


# చలన చిత్రం

## ఎన్టీఆర్‌తో కలిసి నటించాలని ఉంది: జాన్వీ



అలనాటి అందాల తార శ్రీదేవి వారసురాలిగా ఇండస్ట్రీకి పరిచయమైన నటి జాన్వీ కపూర్. కమర్షియల్ చిత్రాలకు భిన్నంగా కొత్త బాటలో పయనిస్తూ బాలీవుడ్‌లో మంచి అవకాశాలను దక్కించుకుంటోంది. కాగా, జాన్వీకి తన తల్లి మాదిరిగానే దక్షిణాది చిత్రాల్లో నటించాలని ఉందట. ఈ విషయాన్ని ఇప్పటికే ఆమె తండ్రి బోనీ కపూర్ చెప్పాడు కూడా. తాజాగా ఓ ఇంటర్వ్యూలో జాన్వీ కూడా తన మనసులోని మాట బయటపెట్టింది.టాలీవుడ్ యువ నటుల్లో అందరూ తనకు ఇష్టమైనవారే అని.. అయితే, ముఖ్యంగా తనకు అవకాశం వస్తే మాత్రం యంగ్ టైగర్ ఎన్టీఆర్‌తో కలిసి ఒక సినిమా చేయాలని ఉందని తన మనసులోని మాటను బయటపెట్టింది ఈ బీటౌన్ సుందరి. సౌత్ సినిమాలను తాను తప్పకుండా చూస్తుంటానని చెప్పింది. ఈ మధ్య కాలంలో వచ్చిన 'ఆర్ ఆర్ ఆర్' చిత్రం తనకెంతో నచ్చిందని జాన్వీ చెప్పుకొచ్చింది. ఈ సినిమాలో జూనియర్ ఎన్టీఆర్, రామ్ చరణ్ నటన అద్భుతంగా ఉందంటూ ప్రశంసించింది.

## వరుస సినిమాలతో సుధీర్ బాబు బిజీ



టాలీవుడ్ యువ హీరో సుధీర్ బాబు ఇటీవలే 'ఆ అమ్మాయి గురించి మీకు చెప్పాలి' సినిమాతో ప్రేక్షకులకు ముందుకొచ్చాడు. అయితే ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ టాక్ మూటగట్టుకుంది. సుధీర్ బాబు సక్సెస్, ఫెయిల్యూర్స్ తో సంబంధం లేకుండా డిఫరెంట్ జోనర్లలో సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నాడు. సుధీర్ బాబు తాజా మరో సినిమాను ప్రకటించాడు. సుధీర్ బాబు 18వ ప్రాజెక్టు ను ఇన్ లాండ్ లెటర్ పోస్టర్‌తో లాంఛ్ చేశాడు. ఈ చిత్రానికి సెహరి ఫేం జ్ఞానసాగర్ ద్వారక దర్శకత్వం వహిస్తున్నాడు. శ్రీ సుబ్రహ్మణెళ్ళేశ్వర సినిమాస్ బ్యానర్ పై సుమంత్ జీ నాయుడు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అరుణ్ గౌలి ఆఫ్ సౌత్ బాంబే ఫ్రమ్ అడ్రస్‌తో చిత్తూరు జిల్లా కుప్పంకు చెందిన సుబ్రహ్మణ్యంకు ఈ లేఖను రాసినట్టు అర్థమవుతుంది. లేఖలో 'విషమం.. మీరు తప్పకుండా రావాలి.. 'అనే సందేశం కూడా ఉంది. గ్రామం, గుడి, తుపాకి, బు÷-లలెట్స్ పాత రూపాయి నోటు, ల్యాండ్ లైన్ ఫోన్, సిగరెట్ కూడా పోస్టర్‌లో కనిపిస్తున్నాయి. అక్టోబర్ 31న మాస్ సంభవం అని పేర్కొన్నారు. దీన్ని బట్టి అక్టోబర్ 31న మా మరో అప్‌డేట్ ఇవ్వనున్నట్టు మేకర్స్ తెలియజేశారు. 1989 కుప్పం నేపథ్యంలో డివైన్ టచ్‌తో సాగే కథ నేపథ్యంలో ఈ సినిమా సాగనున్నట్టు సమాచారం. థసుధీర్ బాబు గతంలో ఎన్నడూ కనిపించని కొత్త లుక్‌లో కనిపింబోతున్నట్టు టాక్.

## ఫ్యామిలీతో లండన్‌లో మహేశ్ బాబు




టాలీవుడ్ సూపర్‌స్టార్ మహేశ్ బాబు సినిమాలు, బ్రాండ్ల ప్రమోషన్స్‌తో ఎప్పుడూ బిజీగా ఉంటాడని తెలిసిందే. వృత్తిపరమైన కమిట్‌మెంట్స్‌తో బిజీగా ఉండే మహేశ్ బాబు తీరిక సమయం దొరికితే చాలు ఏదో వెకేషన్ ప్లాన్ చేస్తాడు. టైం దొరికితే కుటుంబసభ్యులతో కలిసి సరదా షికారు చేస్తుంటాడు. ఈ స్టార్ హీరో ప్రస్తుతం ఫ్యామిలీతో లండన్ ట్రిప్ వేశాడు. మహేశ్ సతీమణి నమ్రత శిరోద్కర్ లండన్ ట్రిప్ సెల్ఫీ, ఫొటోలను ఇన్ స్టాగ్రామ్‌లో షేర్ చేసింది. మహేశ్ న్యూ అవతార్‌లో కనిపిస్తూ.. అభిమానులకు ఫిదా చేస్తున్నాడు. ఈ ఫొటోలు తక్కువ టైంలోనే నెట్టింట్లో వైరల్ అవుతున్నాయి. మహేశ్ బాబు ప్రస్తుతం త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వం వహిస్తున్న ఎస్ఎస్ఎంబీ 28లో నటిస్తున్నాడు. పూజాహెగ్డే ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తున్న ఈ సినిమా హారిక అండ్ హాసినీ క్రియేషన్స్ బ్యానర్‌పై తెరకెక్కుతోంది. ఎస్ థమన్ సంగీతం అందిస్తున్నాడు. ఈ మూవీ కొంతభాగం షూటింగ్ జరుపుకోగా.. మహేశ్ బాబు తల్లి ఇందిరా దేవి మృతితో వాయిదా పడ్డది. త్వరలో కొత్త షెడ్యూల్‌కు సంబంధించిన అప్‌డేట్ రానున్నట్టు ఫిలింనగర్ సర్కిల్ టాక్.

## బాలకృష్ణ తాజాచిత్రం వీరసింహారెడ్డి



నందమూరి నటసింహం 'బాలకృష్ణ' లెటెస్ట్ ఫిల్మ్ 'వీర సింహా రెడ్డి' షూటింగ్ శరవేగంగా కొనసాగుతోంది. ప్రస్తుతం పోరాట సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. విలన్ లపై బాలయ్య విరుచుకపడే సన్నివేశాలు ప్రేక్షకులను కట్టిపడేస్తాయని తెలుస్తోంది. కీలక సమయంలో ఈటింగ్ రానుంది. అద్భుతంగా వచ్చిందని చిత్ర యూనిట్ వెల్లడించింది. మాస్టర్ వెంకట్ పర్యవేక్షణలో టింగ్ సీన్స్ ను చిత్రీకరించారు. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై భారీ ఎత్తున రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్‌లో శృతి హాసన్ కథానాయికగా నటిస్తోంది. బాలకృష్ణకు వీరాభిమాని అయిన గోపీచంద్ మలినేని ఈ చిత్రాన్ని పక్కా కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిస్తున్నారు. దీపావళి సందర్భంగా...అక్టోబర్ 21న ఎన్‌బిసి 107 టైటిల్ ను ప్రకటించారు. కర్నూలు లోని కొండారెడ్డి బురుజు సెంటర్ వద్ద టైటిల్ లోగోను విడుదల చేశారు. 'వీరసింహా రెడ్డి' టైటిల్ ప్రకటించడంతో అభిమానులు ఫుల్ ఖుష్ అయిపోయారు. దునియా విజయ్, వరలక్ష్మి శరత్ కుమార్ లు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. తమన్ చిత్రానికి సంగీతాన్ని అందిస్తున్నారు. నవీన్ యేర్నేని, వై. రవిశంకర్ లు భారీ ఎత్తున సినిమాను రూపొందిస్తున్నారు. బుర్రా సాయి మాధవ్ డైలాగ్స్ అందించారు. చందు రావిపాటి ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

## 'సీఎస్ఐ సనాతన్' నుంచి సాంగ్ విడుదల




శివశంకర్ దేవ్ దర్శకత్వంలో చాగంటి ప్రొడక్షన్‌లో అజయ్ శ్రీనివాస్ నిర్మిస్తున్న 'సీఎస్ఐ సనాతన్' మూవీ నుంచి ఓ సాంగ్ ను రిలీజ్ చేశారు. 'ఆది సాయికుమార్' హీరోగా నటిస్తుండగా.. మిషా నారంగ్ హీరోయిన్ గా నటించారు. 'నా కల నీవే.. కనుకే కలిశావే..నా జత నీదే జతగా దొరికావే' అంటూ సాంగ్ సాగింది. యాజిన్ నిజర్ పాట పాడగా మధ్యలో అనురుధ్ శాస్త్రీ (రాపర్) కూడా పాడారు. అందమైన లోకేషన్ లో చిత్రీకరించిన ఈ పాట ఆకట్టుకొనే విధంగా ఉంది. ఈ కేసు విచారణ సాగే క్రమం.. ఆద్యంతం ఆసక్తిని రేకేత్తే విధంగా తెరకెక్కించారని తెలుస్తోంది. క్రైమ్ బ్యాక్ డ్రాప్ లో థ్రిల్లర్ గా రూపొందిస్తున్నారు. ఎలాంటి నేరాన్నయినా చేధించే ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ గా ఆది సాయికుమార్ పాత్ర రూపొందింది. ఈ క్లూస్ తో నేరస్థులను హీరో ఎలా పట్టుకోబోతున్నాడు అనేది ఇంట్రెస్టింగ్ గా ఉండనుంది. ఇటీవలే గ్లింప్స్ ను విడుదల చేశారు. ఈ మూవీలో అలీ రెజా, నందిని రాయ్, తాకర్ పొన్నప్ప, మధు సూదన్, వసంతి ప్రధాన పాత్రలు పోషించారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ లో ఉన్న ఈ మూవీ నవంబర్ లో ప్రేక్షకుల ముందుకు తీసుకరానున్నారు.

## రామసేతులో నటించడం అదృష్టం అన్న నటి జయశ్రీ



'రామసేతు'లో తన నటనను అందరూ అభినందిస్తున్నారని అక్షయ్ కుమార్ తాజా చిత్రం 'రామ్ సేతు'లో జడ్జిగా నటించిన నటి జయశ్రీ రాచకొండ తెలిపారు. సినిమా చూసిన వాళ్లు పంపిస్తున్న స్క్రీన్ షాట్స్, కాంప్లిమెంట్స్ తో ఉక్కిరిబిక్కిరి అయిపోతున్నట్లు చెప్పారు. షూటింగ్ లో భాగంగా వారం రోజులు చేసిన సీన్స్ అన్నీ కథకు అత్యంత కీలకమైనవన్నారు. అయితే ఎడిటింగ్ లో అవన్నీ ఎగిరిపోతాయేమోననే అనుమానం ఉండేదని అన్నారు. ట్రైలర్ లో తెగ మురిసిపోయినా... తన అదృష్టం మీద అనుమానం కలుగుతూనే ఉండేదని కానీ ఇప్పుడు అందరూ ప్రశంసిస్తున్నారని అన్నారు. ఈనెల 25న విడుదలైన రామ్ సేతు ప్రపంచవ్యాప్తంగా విశేష ఆదరణ పొందుతోంది. అక్షయ్ కుమార్, నాజర్, జాక్వెలిన్ ఫెర్నాండెజ్ తదితర స్టార్స్ తో స్క్రీన్ షేర్ చేసుకోవడం ఇప్పటికీ ఓ కలలానే ఉందని అంటున్నారు. ఈ దీపావళికి తనకు లభించిన అత్యంత విలువైన కానుకగా అభివర్ణిస్తున్నారు. ప్రస్తుతం 'లీగల్లీ వీర్, మిస్టర్ వర్క్ ఫ్రమ్ హోమ్, మనసున ఉన్నది... చెప్పాలనున్నది, బ్రేకింగ్ న్యూస్, సల్మాన్ ఖాన్ బావమరిది ఆయుష్ శర్మ దర్శకత్వం వహిస్తున్న డాక్టర్ రెహానా' తదితర చిత్రాలతో పాటు పలు యాడ్ ఫిల్మ్స్ లో జయశ్రీ నటిస్తున్నారు

Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **Panidhar PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
RNI.TELTEL/2016/ 73311, Cell:8897334003 Email: samasamajamdaily@gmail.com, Website: www.samasamajam.in